L V Prasad Eye Institute

So that all may see

పత్రికా ప్రకటన

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ నడక టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్న కోనేరు హంపి**

*వైటథాన్ రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) ఉన్న పిల్లలపట్ల అవగాహన పెంచడం*

*మరియు నిధులు సేకరించడానికి ఎల్విపిఇఐ నిర్వహిస్తున్న ఒక లక్ష్య-సంబంధిత కార్యక్రమం*

**కోనేరు హంపి హీలింగ్ త్రూ ఆర్ట్ కారిడార్ కూడా ప్రారంభిస్తారు**

**విజయవాడ, 30th April, 2022: చదరంగ గ్రాండ్ మాస్టర్, పద్మశ్రీ మరియు అర్జున పురస్కార గ్రహీత కోనేరు హంపి విజయవాడలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం నిర్వహిస్తున్న వైటథాన్ నడక కొరకు టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్నారు. టీ-షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమం సంస్థలో మే 1వ తేదీన ఉదయం 10:00-11:00 మధ్యకాలంలో జరుగుతుంది.**

పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టోమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ** వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం **వైటథాస్**. విజయవాడలో ఎల్విపిఇఐ వైటథాన్ నిర్వహించడం ఇది మొదటిసారి.

పిల్లల కళ్ళలో **తెల్లని ప్రతిబింబం** (తెల్లని కాంతి) రెటినోబ్లాస్టోమా అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి. ఈ నడకద్వారా, పిల్లల కంటిలో ఒక 'తెల్లని ప్రతిబింబం' ఉన్నట్లు గమనిస్తే, సత్వర వైద్య జోక్యం అవసరమైన కంటి కాన్సర్ లక్షణమని ప్రజలలో అవగాహన పెంచాలని ఎల్విపిఇఐ ఉద్దేశిస్తున్నది. అందుకే ఈ కార్యక్రమానికి 'వైటథాన్' అని పేరుపెట్టారు. ఈ పరుగుద్వారా సేకరించిన నిధులు రెటినోబ్లాస్టోమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత చికిత్స అందించడంలో సంస్థకు సహాయపడతాయి.

**వైటథాస్ నడక మే 15వ తేదీ, ఆదివారం** నిర్వహించబడుతుంది. నడక విజయవాడ తాడిగడపలోని ఎల్విపిఇఐ ప్రాంగణంనుంచి ప్రారంభమయి, 5 కిలోమీటర్ల దూరం సాగుతుంది. ప్రజలకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ లింక్ పై క్లిక్ చేయడంద్వారా వారు నడకకు రిజిస్టర్ చేసుకోవచ్చు:
https://pages.razorpay.com/pl_JFbDPHFA1Ph6aD/view

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హిమబిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్ అధిపతి మరియు కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణ అధిపతి డా అనసూవ గంగూలీ కపూర్** మాట్లాడుతూ, **"**వైటథాన్ టీ-షర్ట్ ఆవిష్కరణకు గౌరవ అతిధిగా వచ్చినందుకు కోనేరు హంపికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఆమె మద్దతుతో ఈ కార్యక్రమాన్ని మేము విజయవంతం చేయగలమని, సమిష్టిగా ఏ బిడ్డా అవగాహన మరియు చికిత్స

లేకపోవడంవలన కంటి కాన్సరు కారణంగా మరణించకుండా ఉండేటట్లు నిర్ధారించగలమని మేము విశ్వసిస్తున్నాము. డా పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రిసర్చ్ ఫౌండేషన్ అందించిన సహకారాన్ని మరియు నడకలో విద్యార్థులు పాల్గొనడాన్నికూడా మేము గుర్తిస్తున్నాము," అన్నారు.

పిల్లలకు చేసే తప్పనిసరి పరీక్షలలో భాగంగా వివరమైన కంటి పరీక్షలు చేర్చే సమయం వచ్చిందనికూడా డా కపూర్ అన్నారు. ఇతరత్రంగా ఇన్ఫెక్షన్ అని తోసిపుచ్చగల లక్షణాలగురించి తల్లితండ్రులు మరియు డాక్టర్లకు అవగాహన కల్పించాలి. తల్లితండ్రులలో మరియు సమాజమంతటిలోనూ ఈ ప్రాణాపాయ వ్యాధిగురించిన అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నది.

వైటథాన్ టీ-షర్ట్ తోపాటు, కోనేరు హంపి విజయవాడ ఎల్విపిఇఐలోని హిమబిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్లో '**హీలింగ్ త్రూ ఆర్ట్ కారిడార్**' నుకూడా ప్రారంభించారు. రెటినోబ్లాస్టోమా ఇతివృత్తంగా వివిధ రకాల కళాకృతులు కారిడార్లో ప్రదర్శించబడుతున్నాయి. కళా చికిత్సద్వారా రెటినోబ్లాస్టోమా ఉన్న పిల్లలలో భావోద్వేగ మరియు శారీరిక వైద్యాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం. ప్రదర్శించిన చిత్రాలు గత సంవత్సరం విజయవాడ ఎల్విపిఇఐలో లక్ష్య-సంబంధిత ఒక కళా కార్యక్రమం రెటినోబ్లాస్టోమా: ఎన్ ఆర్టిస్టిక్ ఎక్స్ప్రెషన్"లో ప్రపంచమంతటినుంచీ పాల్గొన్న కళాకారులవి. కళాకృతులు రెటినోబ్లాస్టోమా ఉన్న పిల్లలు మరియువారి కుటుంబాలు నిర్ధారణనుంచి, చికిత్స మరియు కోలుకునే సమయంలో అనుభవించే వివిధ భావోద్వేగాలను ప్రదర్శిస్తాయి.

**రెటినోబ్లాస్టోమాగురించి అవగాహన కలిగించవలసిన అవసరం:**

- రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) చాలా సాధారణంగా 3 ఏళ్ల వయస్సులోపలి పిల్లలను ప్రభావితం చేస్తుంది (90%)
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటి కాన్సర్ కేసులలో 20 నుంచి 25% భారతదేశంలో ఉన్నాయి, మరియు ప్రపంచవ్యాప్తంగా 50% కేసులలో వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం మరియు సరిపోని చికిత్స కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.
- కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు.
- గత దశాబ్దంగా, రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న 2000కు పైగా రోగులకు ఎల్విపిఇఐ చికిత్స చేసింది.
- 90% కేసులలో బిడ్డ ప్రాణాన్ని కాపాడటం సాధ్యమయినప్పటికీ, కేవలం 45% కేసులలో మాత్రం చూపును కాపాడగలుగుతున్నాము. దీనికి కారణం కేసును ఆలస్యంగా తీసుకురావడమే.
- అందువలన, పిల్లలలో రెటినోబ్లాస్టోమా సాధారణ లక్షణాలపట్ల అవగాహన కలిగించడం మరియు సకాలంలో వైద్య సంరక్షణ పొందడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు (ముఖ్యంగా యువ తల్లిదండ్రులు) అవగాహన కల్పించడం చాలా ముఖ్యం.

**నిధుల సేకరణ అవసరం:**

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

- రెటినోబ్లాస్టోమా చికిత్స ఖరీదైనది మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది.
- రోగుల కుటుంబాలలో 60 నుంచి 65% చికిత్స ఖర్చును భరించలేరు.
- ఇటువంటి లక్ష్య సంబంధిత కార్యక్రమాలు మరియు విరాళాలనుంచి సేకరించిన నిధుల కారణంగా ఎల్విపిఇఐ పేద కుటుంబాల పిల్లలకు ఉచిత చికిత్స అందించగలుగుతున్నది.

**హిమబిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్:**
ఎల్విపిఇఐ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని హిమబిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొట్టమొదటి కంటి కాన్సర్ సౌకర్యం. రోగి సంరక్షణ, పునరావాసం, విద్య, పరిశోధన, మరియు ఆవిష్కరణలపై దృష్టి సారిస్తున్నారు. అన్ని వయస్సులవారిలో అన్ని విధాల మొత్తం కంటి కాన్సర్ కేసులనూ సాధ్యమైనంత అత్యుత్తమ ఫలితాలను పొందడానికి అత్యంత ఆధునిక చికిత్స నిబంధనలతో కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. అందుబాటులో ఉన్న చికిత్స ఎంపికలు ఇవి: వివిధరకాల కెమోథెరపీ (కంటిలో చుక్కల మందు, ఇంట్రావీనస్, ఇంట్రాఆక్యులర్), అతి తక్కువ చొప్పించే ఆర్బిటల్ శస్త్రచికిత్స, ట్యూమర్ డీబల్కింగ్ లేదా తొలగించే శస్త్రచికిత్సలు, వివిధ ఫోకల్ చికిత్సలు (డియోడ్ లేజర్, ట్రాన్స్ ప్యుపిల్లరీ థర్మోథెరపీ, ఎన్డి-యాగ్ లేజర్, ఫ్రీజింగ్ క్రయోథెరపీ).

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 262 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.